## యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

## దక్షిణ ఆసియా-పసిఫిక్ డివిజను



**నాల్గవ త్రిమాసము**

**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**



8వ నివేదిక నవంబరు 22, 2025

# ఈక్వెడార్‌లో ఉత్తేజకరమైన జీవిత అనుభవం

**మరియా – చిలీ**

తన చెల్లెలు ఏంజెల్, లివర్ కాన్సర్ నుండి కోలుకున్న తరువాత మరియా నూతన విశ్వాస మార్గమును ప్రారంభించింది. సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్‌ల దేవుడు తన ప్రార్ధనకు సమాధానం ఇచ్చాడని ఆమె నమ్మింది. మరియా, ఆమె కుటుంబం ఎడ్వెంటిస్ట్ చర్చిలో చేరారు.

అయితే చర్చిలో చేరడంతో మరియా కథ ముగియలేదు. దేవుడు ఆమె కొరకు చాలా చేసి యున్నాడు. మరియా కూడా తాను దేవుని కోసం ఇంక ఎక్కువ చేయాలని కోరుకున్నది.

మరియా చిలీలో సామాజిక కార్యకర్తగా పనిచేయుచూ నిస్సహాయస్థితిలో ఉన్న పిల్లలకు సహాయం చేస్తున్నది. ఆమె మంచిపనినే చేస్తున్నది. ఆమెకు స్నేహితులు చాలామంది ఉన్నారు. ఆమె చాలా డబ్బు కూడా కలిగి ఉన్నది.

ఒకరోజు ఆమె స్నేహితులలో ఒకరు "మీరు మిషనరీగా పనిచేయుటకు వేరే దేశానికి వెళ్ళాలనుకుంటున్నారా?" అని అడిగారు. ఆ స్నేహితురాలు మరియాను ఎడ్వెంటిస్ట్ వాలంటరీ సర్వీసులో చేరమని ఆహ్వానించింది. ఈ కార్యక్రమం ఎడ్వెంటిస్ట్ ప్రపంచ చర్చి ద్వారా ఒక సంవత్సరం మిషన్ వాలెంటరీగా శిక్షణను ఇస్తారు.

మరియా అక్కడ జరిగిన ఎడ్వెంటిస్ట్ యూత్ కాంగ్రెస్‌కు హాజరు అయ్యారు. అక్కడ ప్రసంగించిన వారు కూడా మిషన్ వాలెంటరీల కోసం విజ్ఞప్తి చేశారు.

మిషన్ వాలెంటరీగా శిక్షణ పొందే అవకాశాన్ని మరియా తిరస్కరించలేకపోయింది. "ప్రభువా, నేను ఇక్కడ ఉన్నాను. నన్ను మిషన్ వాలెంటరీ శిక్షణ కొరకు నన్ను పంపండి" అని ఆమె ప్రార్థించింది.

మరియా ఈక్వెడార్‌లో ఎడ్వెంటిస్ట్ వాలంటరీ సర్వీస్‌లో ఒక సంవత్సరం పాటు శిక్షణ పొంఉనదచూ పరిచర్య చేసింది. గతంలో తాను సామాజిక కార్యకర్తగా పనిచేసిన అనుభవమును ఉపయోగించి, ఈక్వెడార్‌లోని నాలుగవ అతి పెద్ద నగరమైన 'శాంటో డొమింగో'లోని ఎడ్వెంటిస్ట్ స్కూల్‌లోని పిల్లలకు కొన్ని తరగతులు బోధించడం మరియు వారికి తగిన సలహాలు ఇవ్వడం చేయవలసి వచ్చింది.

ఈక్వెడార్‌కు వెళ్ళి మొదట్లో, కొత్త దేశంలో జీవితానికి సంబంధించిన సర్దుబాట్లు చేసుకొనవలసి రావడం మరియాకు కష్టంగా ఉండేది. తల్లిదండ్రులు, తన ఇద్దరు

చెల్లెళ్ళు లేని లోటు అనుభవించింది.

తాను ఉండే పరిసరాలకు అనుగుణంగా మారడానికి మరియా చాలా ఇబ్బంది పడింది. ఈక్వెడార్ మరియు చిలీ దేశాలు దక్షిణ అమెరికా ఖండంలో ఉన్నప్పటికీ, అవి వేరువేరు ప్రపంచాలుగా ఉన్నట్లు అన్పించింది. ఈక్వెడార్‌లో భోజనం రుచిగా ఉన్నప్పటికినీ, భిన్నంగా ఉన్నది. చిలీలో ప్రజలు పెరుగు, బ్రెడ్, టీ మరియు పండ్లతో కూడిన అల్పాహారం తింటారు. ఈక్వెడార్‌లో బియ్యము, బీన్స్ మరియు వేయించిన అరటి పండ్లతో కూడిన అల్పాహారం ఉంటుంది. అందువలన చిలీ నుండి వచ్చిన మిషన్ వాలంటీర్ మరియాకు ఈక్వెడార్ అల్పాహారం పెద్ద భోజనంలా కన్పించింది.

ఈక్వెడార్‌లో దోమలు ఎక్కువగా ఉన్నాయి. పురుగులు, కీటకాలు ప్రతి చోటా ఉన్నట్లు అన్పించింది. దోమలనుండి రక్షణ కొరకు మస్కిటో రిపెలెంట్ ఉపయోగించింది. కానీ అవేవీ ఉపయోగపడలేదు. మరియా దేహమంతట దోమ కాట్లు ఏర్పడ్డాయి.

వాతావరణం కూడా చాలా భిన్నంగా ఉన్నది. చిలీలో వేసవి కాలం వేడిగా, పొడి వాతావరణం ఉండేది. శీతాకాలంలో చల్లగా ఉండేది. ఈక్వెడార్‌లో ఎప్పుడూ వేడిగానే ఉండేది. తేమ అధికంగా ఉండేది. మరియు వర్షాలు కూడా ఎక్కువగా కురుస్తుండేవి.

వారాలు గడుస్తున్న కొలది, మరియా క్రొత్త వాతావరణానికి, క్రొత్త పరిసరాలకు అలవాటు పడటం ప్రారంభించింది. పాఠశాలలో దేవునిని సేవించడం ఇష్టపడింది.

పాఠశాలలో చదివే పిల్లలలో చాలామంది, స్థానిక హక్కులకోసం పోరాడే "సాచిలా" అనే తెగకు చెందినవారు. సాచిలా అనగా "నిజమైన ప్రజలు" అని అర్థం. పురుషులు తమ జట్టుకు ఎరుపు –నారింజ రంగులో ఉండే రంగు వేసుకున్నారు. మరియు నలుపు–తెలుపు రంగులో అడ్డంగా గీతలు ఉన్న స్కర్ట్‌లు ధరించారు. స్త్రీలు, అడ్డంగా గీతలు ఉన్న నిండు ముదురు రంగులలో ఉన్న స్కర్ట్‌లు ధరించారు. వారి పిల్లలు పాఠశాలలోను మరియు చర్చి యొక్క పాత్ ఫైండర్ క్లబ్‌లలో కూడా యేసుక్రీస్తును గూర్చి తెలుసుకుని, ఇంటికి వెళ్ళాక వారి తల్లిదండ్రులకు బోధించేవారు. పాఠశాలలో తాను చేస్తున్న పని ద్వారా 'సాచిలా' విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు దేవునికి దగ్గరగా ఆధ్యాత్మికంగా ఎదగడం చూచి మరియా ఆశ్చర్యపోయింది. ఆమె పరిచర్య, బోధనకు మించి ఉన్నది. ప్రతివారం ఆమె మద్యపానం మానివేయు వారి కొరకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని దర్శించే చర్చి గ్రూపులో చేరింది. అక్కడ మరియా వారికి బైబిలు అధ్యయనాలు ఇచ్చింది. ప్రజలకు ఆటు ఆడటం నేర్పించింది. వారిలో చాలామంది యేసుక్రీస్తును విశ్వసించి బాప్తిస్మం తీసుకున్నారు. మరియా తప్పకుండా ఒక పిల్లల గృహాన్ని కూడా దర్శించేది. అక్కడ ఆమె పిల్లలకు బైబిలు కథలు బోధించేది. మరియు పిల్లలతో చిన్న స్కిట్‌లు (నాటికలు) వేయించేది. సంవత్సరం గడిచేకొలది,

తనకు తెలియని ఆధ్యాత్మిక వరములను తన ద్వారా దేవుడు వెల్లడిస్తున్నాడని చూచి మరియా ఆశ్చర్యపోయింది. బోధనల ద్వారా తాను ప్రజల మనస్సులను ఆకట్టుకునే తలాంతు తనకు ఉన్నదని ఆమె అర్ధం చేసుకొనెను. కానీ, ఎవరినైనా ఏదైనా చేయుమని గట్టిగా ప్రోత్సహించే తలాంతు కూడా తనకు ఉన్నదని ఆమె గ్రహించలేదు (రోమీయులు 12:6-8 చూడుడి) ఒకప్పుడు ఆమె బహిరంగంగా మాట్లాడానికి సిగ్గుపడేది.

ఇప్పుడు పాఠశాలలోను, మరియు ఇతరచోట్ల దేవునిని గురించి మాట్లాడటం నేర్చుకుంటున్నది. వివిధ చర్చీలలో తన సాక్ష్యమును పంచుకొనెను. తన చెల్లెలుకు లివర్ కాన్సర్ వ్యాధి వచ్చినప్పుడు, ఆమెను కాపాడమని దేవునిని తాను ఎట్లు వేడుకొని ప్రార్థించెనో ఆమె చెప్పింది. వారి ప్రార్థనలకు దేవుడు ఏవిధంగా జవాబు నిచ్చియున్నాడో, మరియు ఆమె కుటుంబం ఏరీతిగా ఎడ్వెంటిస్ట్ చర్చిలో సభ్యులయ్యారో ఆమె వివరించింది. అంత సామాన్యమైన తన సాక్ష్యం పరిశుద్ధాత్మ సహాయంతో ప్రజల హృదయాలను మార్చగలుగుట చూచి మరియా ఆశ్చర్యపోయింది.

ఒక సంవత్సరం మిషన్ వాలంటరీ శిక్షణ ముగిసినప్పుడు, ఆ పరిచర్య విడిచి పెట్టుటకు మరియా ఇష్టపడలేదు. కానీ ఆమె మరొక పరిచర్యను కనుగొనెను. ఆమె చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీకి తిరిగి వచ్చిన తరువాత, ఉపాధ్యాయురాలిగా మరియు విద్యార్థులకు సలహాదారురాలిగా ఉద్యోగం లభించింది. అందుకు మరియా సంతోషించింది.

“నేను ఈక్వెడార్‌లో ఒక మిషన్‌ను నెరవేర్చాను. ఇప్పుడు ఇది నేను చేయవలసిన ప్రత్యేకమైన పని” అని మరియా చెప్పారు.

ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానులను క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు. ఈ కానుకలలో కొంత భాగం, మరియా ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు. ఈ కానుకలలో కొంత భాగం, మరియా బోధించుచున్న చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో “ఎడ్వెంటిస్ట్ వాలంటరీ సర్వీస్ సెంటర్” ప్రారంభించుటకు వినియోగించబడును. ప్రతి సంవత్సరం ఈ సెంటర్‌లో 30 మందికి శిక్షణ ఇచ్చి, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు పంపిస్తారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి 5 తరగతి గదులు మరియు 250 మంది కూర్చొనగలిగే ఆడిటోరియం ఉంటాయి. ధారాళముగా మీరు కానుకలు సమర్పించుటకు ప్రణాళిక కలిగి యున్నందులకై కృతజ్ఞతలు.

–ఆంద్రూ మెక్ ఛెస్నీ